క్లుప్తంగా

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ విజయభాస్కర్

బొమ్మనహాళ్: స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీఓ విజయభాస్కర్ అన్నారు. సోమవారం ఉంతకల్లు గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా గ్రీన్ అంబాసిడర్లకు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ముక్కన్న, ఈఓపీఆర్డీ దాస్, పంచాయతీ కార్యదర్శి పల్లవి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'శ్రీరామరెడ్డి' కార్మికుల సమ్మె



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలో శ్రీరామరెడ్డి కార్మికులు చేపట్టిన సమ్మె సోవారం 9వరోజుకు చేరుకుంది. శ్రీరామరెడ్డి నీటి పథకం కార్మికులు, సీఐటీయూ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించి, అనంతరం తమ సమస్యలపై అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు.

ప్రమాదాలనివారణపై అవగాహన తప్పనిసరి



అవగాహన కరపత్రాలు విడుదల చేస్తున్న ఫైర్ ఆఫీసర్ నాగేశ్వరరావు, సిబ్బంది

రాయదుర్గంటౌన్: అవగాహనతోనే అగ్ని ప్రమాదాలను నివారించొచ్చని రాయదుర్గం అగ్నిమాపక శాఖ అధికారి ఎల్.నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఫైర్ స్టేషన్‌లో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభించారు. ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ వేసవిలో గ్రామాల్లో అధికంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈనెల 14 నుంచి 20 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారంరోజుల పాటు రాయదుర్గంలో అగ్నిమాపక అవగాహన విన్యాసాలు ఉంటాయన్నారు. అత్యవసర సమయంలో 101 టోల్ ఫ్రీ నంబర్ లేదా ఫైర్‌స్టేషన్ నంబర్ 08495-252099కు కాల్ చేయాలని సూచించారు. అనంతరం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.

అగ్నిమాపక వారోత్సవాలు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని అగ్నిమాపక కేంద్ర కార్యాలయంలో ఫైర్ ఆఫీసర్ వసంత్‌నాయక్ ఆధ్వర్యంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మారుతమ్మ, ఎంపీడీఓ రామచంద్ర, వైఎస్ఆర్‌సీపీ నాయకులు ఆంజనేయులు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.


పూలే, అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం ప్రారంభం



ముఖ్య అతిథులను సన్మానిస్తున్న పూలే అంబేడ్కర్ సాధన సమితి సభ్యులు

బెళుగుప్ప: మండల కేంద్రంలోని అంబేడ్కర్ కాలనీలో సోమవారం పూలే, అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రాన్ని పూలే అంబేడ్కర్ ఆశయ సమితి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఎస్ఐ శివ, శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, స్థానికులు మల్లికార్జున, లింగన్న కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథులను పూలే అంబేడ్కర్ సాధన సమితి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరసింహులు, జనార్ధన్, చిరంజీవి, రంజిత్‌కుమార్, బద్రీనాథ్, రవికుమార్, చంద్రశేఖర్, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కువ్వాడమ్మ రథోత్సవం



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం: మండలంలోని పిల్లలపల్లిలో కువ్వాడమ్మ దేవి రథోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో అమ్మవారికి అభిషేక పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి, రథంలో ప్రతిష్ఠించారు. డప్పు వాయిద్యాలు, మేళతాళాలు, భక్తులు కోలాహలం నడుమ రథోత్సవం నిర్వహించారు.

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రాజకీయ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, కుల, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సేవకులు, అన్ని వర్గాల వారు అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ర్యాలీలు నిర్వహించి, కేక్ కట్ చేసి, వేడుకలు జరుపుకున్నారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఈసందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ అడుగుజాడల్లో అందరం నడుద్దామని పిలుపునిచ్చారు.



రాయదుర్గంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, పార్టీ శ్రేణులు



కళ్యాణదుర్గం: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



ఉరవకొండ: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కళ్యాణదుర్గం: అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పార్టీ నేత మాది నేని ఉమామహేశ్వర నాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ మున్సిపల్ కన్వీనర్ ఐ సుధీర్ సమక్షంలో వేడుకలు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం, బీజేపీ, కాంగ్రెస్, సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది, బీసెఫ్ సంఘాల ఆధ్వర్యంలోనూ, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వసంతబాబు, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రవిబాబు, తహసీల్దార్ భాస్కర్‌లు డాక్టర్ అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, ఎంపీపీ మారుతమ్మ, జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, పార్టీ అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, మండల కన్వీనర్ గోళ్ల సూరి, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రామచంద్ర, ఎస్సీ సెల్ లక్ష్మన్న, వైస్ ఎంపీపీ కాంతమ్మ, కౌన్సిలర్లు లక్ష్మన్న, పరమేశ్వరప్ప, హరి, కోఆప్షన్ అప్జల్, వివిధ విభాగాల అధ్యక్షులు పాతలింగ, చరణ్, మురళి, బీటీ రామాంజనేయులు, నాయకులు ఉమాపతి, బిక్కిహరి, హనుమంత రాయుడు, వెంకటేశులు, లాయర్ దాదాఖలందర్, ఎల్ఐసీ మురళి, చిరు, ఆటో అంజి, హబీబ్, నటరాజ్, మల్లి, గంగాధర్, బసవరాజు, తమ్మన్న, బాబాలతో పాటు పలువురు హాజరై జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ చిత్రపటాన్ని ఊరేగించి, అన్నదానం చేశారు.

అంబేడ్కర్ బాటలో పయనిద్దాం

రాయదుర్గంటౌన్: అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ బాటలో పయనిద్దామని మున్సిపల్ చైర్ పర్సన్ పొరాళ్ల శిల్ప పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి జరిగింది. కార్యక్రమానికి చైర్‌పర్సన్ శిల్ప, మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. స్థానిక అర్బన్ పోలీస్టేషన్‌లో సీఐ జయానాయక్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉరవకొండ: భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ కార్యాలయంతో పాటు ఎస్సీ, ఎస్టీ జేఏసీ, దళిత ఉద్యోగుల జేఏసీ, దండోరా, బీజేపీ, టీడీపీతో పాటు వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక క్లాక్‌టవర్ నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు ర్యాలీ చేశారు. మాజీ జడ్పీటీసీ, నియోజకవర్గ ఉద్యోగ, పెన్షనర్ల సంఘం సమన్వయకర్త సింగాడి తిప్పయ్య మాట్లాడారు. ఎంపీపీ నరసింహులు, జడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ ఈడిగప్రసాద్, మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలితమ్మ, పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బసవరాజు, పార్టీ మండల, రూరల్ సమన్వయకర్తలు ఓబన్న, ఎర్రిస్వామిరెడ్డి, లత్తవరంగోవిందు, సుద్దాల వెంకటేష్ , అంగదాల అంజి, కురుబ ప్రకాష్, జీఎంఎస్ మీరంబాషా, వెలిగొండ నాగన్న, విశ్రాంత ఉపాధ్యాయులు ఎర్రిస్వామి, వడ్డే ఆంజనేయులు, శర్మాస్, చిన్న భీమ, మైనుద్దీన్, జోగిబీమా, బాషా తదితరులు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలో వందలాది మందితో ర్యాలీ, అన్నదానం చేశారు. జేఏసీ కన్వీనర్ మధుప్రసాద్, సాకేభాస్కర్, మీనుగగోపాల్, ఫద్వీ, సాకే పురుషోత్తం పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ కృషి

రాయదుర్గంటౌన్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మెట్టు క్యాంపు కార్యాలయం, మొలకాల్మూరోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు మేకల శ్రీనివాసులు, గొల్ల రామాంజనేయులు, వైస్ ఎంపీపీ అరుణ్‌కుమార్, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బేలోడు రామాంజనేయులు, కౌన్సిలర్లు శారదాదేవి, శ్రీలక్ష్మీ, గౌని లావణ్య, పొరాళ్ల గోవిందరాజులు, చన్నవీర, శివపుత్ర, కోఆప్షన్ సభ్యుడు నజీర్, యువజన విభాగం నియోజకవర్గ, పట్టణ అధ్యక్షులు రవీంద్రరెడ్డి, అరవింద్‌బాబు, పట్టణ కార్యదర్శి ఆంజనేయులు, వార్డు ఇన్‌చార్జ్‌లు రామాంజనేయులు, గోనబావి నిజాముద్దీన్, బషీర్ అహ్మద్, కృష్ణమూర్తి, గంగాధర్, జయణ్ణ, ఉలిగప్ప, రాజు, మద్దాని, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: అంబేడ్కర్ అందరివాడు అని, ఆయన జీవితం భావితరాలకు ఆదర్శమని ఎంపీపీ నారాయణ రెడ్డి, దళిత సంఘాల, రాజయకీయ పార్టీల నేతలు అన్నారు. సోమవారం కూడేరు మండల వ్యాప్తంగా అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి,వైఎస్సార్ సీపీ నేతలు ఆర్.క్రిష్టప్ప, శంకర్ నాయక్, రామాంజేయులు, నరసింహులు, ఈశ్వరయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, లక్ష్మన్న, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి

బొమ్మనహాళ్: మండల కేంద్రంలో సోమవారం అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం, పీహెచ్‌సీ, ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లో, దర్గాహొన్నూరులో జైభీమ్ సభ్యులు వేడుకలు నిర్వహించారు. ఎస్ఐ నబీరసూల్, ఎంపీడీఓ విజయభాస్కర్, ఈఓపీఆర్డీ దాస్, ఏఎస్ఐ హనుమంతరెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, జై భీమ్ సభ్యులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : వాడవాడలా బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పాత ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ కంబం చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ వేడుకలు నిర్వహించారు. నాయకులు దేవపుత్ర, ఏసేపు, ఆటో ఆనంద్, నింగప్ప, వన్నూరుస్వామి, తిప్పేస్వామి, పవన్, శ్యాంబాబు నటరాజ్ , ప్రశాంత్ పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండల పరిషత్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయంతో పాటు గ్రామ సచివాలయాల్లో అంబేడ్కర్ జయంతి సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ భవాని, ఎంపీడీఓ రామకృష్ణ, ఎస్సీ సెల్ రాష్ట్ర కారదర్శి బీటీపీ గోవిందు, కేఎం రాజు, బీటీపీ హనుమంతు, వన్నూరుస్వామి పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండల వ్యాప్తంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. గంగవరంలో సర్పంచ్ రోజా, ఎంపీటీసీ ప్రసాద్, తహసీల్దార్ షర్మిల, వీఆర్ఓలు, వీఆర్ఏలు, ఎంపీడీఓ కార్యాలయంలో ఈఓపీఆర్డీ నాగేశ్వరశాస్త్రి, పంచాయతీ కార్యదర్శులు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఎంఈఓ మల్లారెడ్డి, సీఆర్‌పీలు శంకర్, ఎర్రిస్వామి వేడుకలు నిర్వహించారు. గుండ్లపల్లిలో ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు. శ్రీనివాస విద్యానికేతన్, సన్‌రైజస్ పాఠశాలల్లో కరస్పాండెంట్లు శ్రీనివాసులు, మారెన్న నిర్వహించారు. తగ్గుపర్తిలోని అంబేడ్కర్ కాలనీలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.

కళ్యాణదుర్గం: కంబదూరు మండల కేంద్రంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం నిర్వహించారు. జెడ్పీటీసీ గుద్దళ్ల నాగరాజు, మండల కన్వీనర్ హనుమంతరాయుడు, సర్పంచ్ పద్మావతమ్మ, పట్టణ కన్వీనర్ వెంకటప్ప, నాయకులు నీలి శంకరప్ప, గంగాధర, ఎంపీటీసీ సోమశేఖర్, మీసేవ కుమార్, రామస్వామి, క్రాంతి కుమార్, వంటారెడ్డిపల్లి హనుమంతురాయుడు, వెంకటేశులు, రవి, రాజు, లోకేష్, గంగాధర, నగేష్, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

కుందుర్పి: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సోమవారం రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కురుబ హనుమంతరాయుడు, ఎంపీపీ కమలమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, సర్పంచ్ మారుతేశ్వరీ, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజగోపాల్ పాల్గొన్నారు.

వజ్రకరూరు: దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి బీఆర్ అంబేడ్కర్ అని ఎంపీపీ రమావత్‌దేవి, సర్పంచు మోనాలిసా అన్నారు. మండలంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు సీపీఎం నాయకులు, దళిత సంఘం నాయకులు పూలమాల వేసి, నివాళులర్పించారు. చాబాలలో స్థానిక సర్పంచు మల్లెల జగదీష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి విరూపాక్షి, ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకులు బెంజిమెన్, కొండూరు సురేష్, శాంతవర్ధన్, ఓబుళేసు, జేవీవీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, వైఎస్సార్‌సీపీ ఎస్టీసెల్ కార్యదర్శి సామానాయక్, సీఐటీయూ నాయకుడు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుద్దామని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం కణేకల్లులో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ వండ్రయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, జిల్లా కోశాధికారి పాటిల్ నాగిరెడ్డిలతో కలిసి రాష్ట్ర కార్యదర్శి పూలమాలలేసి నివాళులర్పించారు. రాయదుర్గం నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఉషారాణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, వైస్ కన్వీనర్ వేమన, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, హళ్లి నాగరాజు, ఆలేరి లక్ష్మీకాంతరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కోళకుర్తి భాస్కర్‌రెడ్డి, టైలర్ చిక్కణ్ణ, హనుమంతరావు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్, మానవ హక్కుల సంఘం నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి



శెట్టూరులో వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

శెట్టూరు: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ఎమ్మెస్ రాయుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి, ఎంపీడీఓ రఘురాం రావు వేడుకలు నిర్వహించారు. చింతర్లపల్లి, కనుకూరు, ములకలేడు, లక్ష్మంపల్లి, అయ్యగార్లపల్లిల్లో నిర్వహించారు. వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు హరినాథ రెడ్డి, పోస్ట్ రామకృష్ణ, మిద్దె సు ధాకర్, లింగప్ప, అధిశేషు, నాగిరెడ్డి, రఘు నరసింహు లు, చిన్న, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైలర్ వన్నూరుస్వామి, నాయకులు బాబురావు, గౌరయ్య, తిప్పేస్వామి, మహేష్ పాల్గొన్నారు.



బ్రహ్మసముద్రంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో..



కూడేరులో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీపీ నారాయణ రెడ్డి, దళిత సంఘాల నేతలు



గుమ్మఘట్ట ఎంపీడీఓ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని జరుపుతున్న నాయకులు



బొమ్మనహాళ్‌లో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



వజ్రకరూరులో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు



కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..



వజ్రకరూరు తహసీల్దార్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు



కంబదూరులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కణేకల్లులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



బెళుగుప్ప తహసీల్దార్ కార్యాలయంలో వేడుకలు నిర్వహిస్తున్న తహసీల్దార్ షర్మిళ

అనాథ వృద్ధులకు చీరల పంపిణీ



అనాథ వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వజ్రకరూరు: మండల కేంద్రంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని దళిత సంఘాల ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు చీరలు సోమవారం పంపిణీ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు కోళ్ల ఏసన్న, మహామహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొలకబాల రామాంజనేయులు, ఎంఆర్‌పీఎస్ నాయకులు శ్యాంప్రసాద్, ఓబుళేసు, దళితసంఘం నాయకులు రాజు, కోళ్ల సుధ, శరత్, స్వామిదాస్, ప్రభాకర్,సద్గుణ ,సల్మాన్, బీసీ సంఘం నాయకులు రవి పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లలో ఆయిల్, రాగి అపహరణ

కూడేరు: దొంగలు వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లను టార్గెట్ చేశారు. కూడేరు పోలీస్ స్టేషన్‌కు సమీపంలో అనంతపురం-బళ్లారి ప్రధాన రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ పొలంలోని రెండు ట్రాన్స్‌ఫార్మర్లను ఆదివారం రాత్రి దొంగలు ధ్వంసం చేసి, ఆయిల్, రాగి ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం కడదరకుంటకు చెందిన రైతు రామసుబ్బానాయుడు పొలంలోకి వెళ్లగా ట్రాన్స్ ఫార్మర్లను ధ్వంసం చేసి ఉండడాన్ని గమనించాడు. 70 హెచ్‌పీ ట్రాన్స్ ఫార్మర్‌లో 175 లీటర్ల ఆయిల్, 25 హెచ్‌పీ ట్రాన్స్ ఫార్మర్‌లో 100 లీటర్లు ఆయిల్, రాగి ఎత్తుకెళ్లినట్లు బాధిత రైతులు రామసుబ్బానాయుడు, రమేష్, భాస్కర్, సుధీర్ తెలిపారు. బాధిత రైతులు ట్రాన్స్‌కో ఏఈ గౌస్, పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వైభవంగా జనార్దన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు





ప్రత్యేక పూజలందుకున్న జనార్దన వేంకటేశ్వరస్వామి, కలశస్థాపన నిర్వహించిన దృశ్యం

వజ్రకరూరు: మండల కేంద్రంలో భక్తుల కొంగు బంగారం జనార్దన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలతోపాటు బిందెసేవ, పంచామృతాభిషేకం, అలంకరణ, సహస్ర నామార్చన, నైవేద్యం , విశ్వసేన పూజ, పుణ్యాహవాచనం, కలశ స్థాపన తదితర పూజలు చేశారు. సాయంత్రం ధ్వజప్రతిష్ఠ నేత్రోత్సవం, బేరిపూజ, చక్ర పెరుమా ళ్లతో బలిహరణం, ఉత్సవం నిర్వహించినట్లు ఈఓ అంగడాల కృష్ణయ్య తెలిపారు. మంగళవారం నిత్యార్చనలు, హంసవాహనం, 16న నిత్యార్చనలు, హనుమద్ వాహనం, , 17న గురువారం పల్లకీసేవ, స్వామి కల్యాణోత్సవం ఉంటుందన్నారు. 18న పల్లకీ సేవ, మడుగుతేరు, సాయంత్రం రథోత్సవం ఉంటుందన్నారు. 19న పల్లకీసేవ, వసంతోత్సవం, అమృతోత్సవం పూజలు ఉంటాయన్నారు.

మయూర వాహనంపై జంబుకేశ్వరుడి దర్శనం



మయూర వాహనంపై ఊరేగుతున్న జంబుకేశ్వరుడు

రాయదుర్గం టౌన్: పట్టణంలోని కోటలో వెలసిన స్వయంభూ జంబుకేశ్వర స్వామి మయూర వాహనంపై భక్తులకు సోమవారం రాత్రి దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం స్వామివారి మయూర వాహనం కోట వీధి, వినాయక సర్కిల్ మీదుగా బళ్లారి రోడ్డు, బొడ్డురాయి వరకు ఊరేగించారు. అక్కడి నుంచి తిరిగి స్వామి వారి వాహనం ఆలయానికి చేరుకుంది. అంతకుముందు ఉదయం స్వామి వారి వసంతోత్సవం వేడుక జరిగింది. మంగళవారం స్వామి సప్తప్రాకారోత్సం, శయనోత్సవంతో ఉత్సవాలు ముగియనున్నట్లు ఈఓ నరసింహారెడ్డి తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

బొమ్మనహాళ్: సింగానహళ్లికి చెందిన రామాంజనేయులు (30) అనే వ్యక్తి బళ్లారి విమ్స్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఎస్ఐ నబీరసూల్ తెలిపిన మేరకు.. రామాంజనేయులు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. జీవితంపై విరక్తి చెంది ఈనెల 10న ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు అతన్ని బళ్లారి విమ్స్‌కు తరలించారు. భార్య వినోదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ముగిసిన ఆది దంపతుల బ్రహ్మోత్సవాలు



ఆదిదంపతులకు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం



భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

కూడేరు: కూడేరులో వెలసిన పార్వతీపరమేశ్వర స్వయంభు జోడు లింగాల సంగమేశ్వరుడి బ్రహ్మోత్సవాలు సోమవారం వసంతోత్సవంతో ముగిశాయి. తొలుత ఆదిదంపతులైన పార్వతీ పరమేశ్వర ఉత్సవ విగ్రహాలను పల్లకీలో కొలువు దీర్చి మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుంచి టీటీడీ కళ్యాణ మండపం వరకు ఊరేగించారు. రంగు నీళ్ల చల్లుకుంటూ వసంతోత్సవం ఉత్సాహంగా జరుపుకున్నారు. పోనుగంటి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పార్వతీపరమేశ్వరులకు సుగంధ ద్రవ్యాలు, నవరంగులు, నవధాన్యాలు, పాలు, శుద్ధి జలంతో అభిషేకం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. 6న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా ముగిసినందుకు ఆలయ ఈఓ రమేష్ బాబు, గ్రామస్తులు, పోలీసు సిబ్బందికి, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

భవిష్యత్‌లో మరిన్ని పదవులు అధిరోహించాలి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కళ్యాణదుర్గం: ప్రజలకు మరింత సేవ చేయాలనే ఉద్దేశంతోనే మాజీ ఎంపీ రంగయ్యను పీఏసీ సభ్యుడిగా ఎంపిక చేశారని భవిష్యత్‌లో ఆయన మరిన్ని పదవులు అధిరోహించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. సోమ వారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణపురం వెంకటేశులు, అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ కన్వీనర్ ఐ సుధీర్ మాట్లాడారు. తలారి రంగయ్య మంచితనం, సేవాభావాన్ని గుర్తించి పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ బాధ్యత అప్పగించారన్నారు. తలారి రంగయ్యకు పీఏసీలోచోటు కల్పించినందుకు దుర్గం నేతలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో మండల కన్వీనర్ గోళ్ల సూరి, కౌన్సిలర్లు లక్ష్మన్న, పరమేశ్వరప్ప, హరి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ కిరీటి యాదవ్, వివిధ విభాగాల అధ్యక్షులు చరణ్, మురళి, బీటీ రామాంజనేయులు, నాయకులు ఉమాపతి, బిక్కిహరి, దేవరాజ్, హనుమంత రాయుడు, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.